ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం । 14 । జూన్ । 2025 । పేజీలు: 6

## సర్కారు బడి.. సకల హంగుల ఒడి

ప్రభుత్వ బడి అందరి గుడి
విద్యార్థుల భవితకు బాట బడి
అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్




2

# అధికారం మాటున అవకతవకలు

- ఇందిరమ్మ కమిటీ పేరుతో అర్హులకు అన్యాయం
- వెరిఫికేషన్ లో విఫలమైన మండల అధికారులు
- అనర్హుల ఎంపికపై పార్టీ కార్యకర్తల తిరుగుబాటు
- కమిటీ సభ్యులను నిలదీస్తున్న గ్రామస్తులు
- ఉన్నోల్లకే ప్రభుత్వ ఫలాలా? అంటూ ఆగ్రహం
- అడ్డంగా బుక్కై తలలు పట్టుకుంటున్న అధికారులు
- మంత్రి చొరవ చూపితే పేదలకు న్యాయం జరిగే ఛాన్స్



2

## ఈ నెల 21న ఇంటర్ నేషనల్ డే ఆఫ్ యోగా



జిల్లా కలెక్టర్ రాజర్షి షా
అంతర్జాతీయ యోగా దినోత్సవం
పురస్కరించుకొని పోస్టర్ విడుదల

2



### జూపల్లి కృష్ణారావుని సన్మానించిన
## ఎమ్మెల్యే పాయల

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ ఇంచార్జి మినిస్టర్ గా నియమించబడిన జూపల్లి కృష్ణా రావుని తెలంగాణ అం బేద్కర్ సెక్రటేరియట్ లో శుక్ర వారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంత్రి ని కోరారు.





## ఈ నెల 21న ఇంటర్‌నేషనల్ డే ఆఫ్ యోగా

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** 21న ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగ మెగా ఈవెంట్స్ హెడ్ క్వార్టర్ లో పెంచడం జరుగు తుందని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది ఉ త్సవాల్లో భాగంగా శుక్రవారం ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా దశాబ్ది ఉత్సవాల ను పురస్క రించుకొని, యోగా బ్యానర్ , పోస్టర్ ను జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా చేతుల మీదుగా విడుదల చేశారు.అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 27.05. 2025 నుండి ఆయు ష్ విభాగ ము తరపున రోజు వారి వివిధ యోగా కార్యక్రమా లలో భాగం గా “ హరిత యోగ “ “యోగా సమావేష్” యోగా అన్ ప్లాగ్ , యోగావాక్” యోగ ప్రభావము, కామన్ యోగ” “ప్రోటోకాల్ ప్రకారం విపిధ ప్ర భుత్వ సంస్థల వారికి యోగా చేయించడం జరిగింది. ఇదే క్రమంలో ఈ నెల 21 న ఇంట ర్నేషనల్ డే ఆఫ్ యోగా మెగా ఈవెంట్ డిస్ట్రిక్ హెడ్ క్వార్టర్ లో జరుప బడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పా ల్గొని జయప్రదం చేయాల్సింది గా అదిలాబాద్ ఆయుష్ యో గ విభాగం తెలిపింది. ఈకార్య క్రమంలో నోడల్ ఆఫీసర్ డా కస్తాల చంద్రశేఖర్,డిప్యూటీ నో డల్ ఆఫీసర్ డాక్టర్ పి శ్రీకాంత్, జిల్లా కార్య నిర్వహణ అధికారి ప్రీతల్ రాథోడ్, యోగ ఇన్స్ట్ర క్టర్ చేతన్, సంతోష్, రజిత మరియు ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.



## సర్కారు బడి.. సకల హంగుల ఒడి

### ప్రభుత్వ బడి అందరి గుడి

### విద్యార్థుల భవితకు బాట బడి

### అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సోనాల జిల్లా పరిషత్ పాఠశాల కు కావలసిన అన్ని వసతులు సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బడిలో చదువుకునే పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు ఉండవని దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎంపి ని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ తాటి పెల్లి రాజు , మాజీ రైల్వే డైరెక్టర్ జివి రమణ, మండల బిజెపి అధ్యక్షులు బోరే రవీందర్, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం మాటున అవకతవకలు

ప్రజాజ్యోతి జూన్ 13(చెన్నూరు): చెన్నూరు నియోజకవర్గ పరిధిలో పలువురు అధికార పార్టీ నాయకులు కాసుల కక్కుర్తి కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో ఇందిరమ్మ ఇంటి అర్హులైన వారి నుండి 30వేల నుండి 1లక్ష రూపాయల వరకు వసూలు చేస్తూ, అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మంత్రి వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి అక్రమాలు తావు లేకుండా చూడలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ పలువురు అధికార పార్టీ నాయకులు అధికారులను మభ్య పెడుతూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో భారీగా అవకతవకలు చేస్తున్నట్లు పలువురు భాదితులు వాపోతున్నారు. కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో పలువురు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు అనర్హులైన సొంత పార్టీ నాయకుల పేర్లను అర్హులుగా పేర్కొంటూ, భారీ అక్రమానికి తెరలేపి, పూరి గుడిసెల్లో నివసించే అర్హులకు అన్యాయం చేసారంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను నీలాదీస్తుండడంతో అధికార పార్టీ నేతల మాటలు విని అనర్హులను ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చినందుకు గానూ అధికారులు సైతం తలలు పట్టుకుంటున్నట్లు తెలుస్తుంది. చెన్నూరు మండలం నారాయణపూర్ గ్రామ పరిధిలోనూ ఓ అధికార పార్టీ నాయకుడు అధికారుల పేరు చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పలువురు భాదితులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై మంత్రి దృష్టి సారించి, అధికారులు, అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవకతవకలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, లేని పక్షంలో రానున్న ప్రాంతీయ ఎన్నికల్లో దీని ప్రభావం పడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లా కేంద్రంలో బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందర్భంగా మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత స్థానం గురువులదేనని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆదర్శ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి హాజరై సరస్వతీదేవి చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఉన్నత శిఖరాలకు ఎదిగి గౌరవం పొందడం విద్యతోనే సాధ్యమవుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బధన చేస్తూ ప్రాథమిక స్థాయిలోనే బలమైన పునాది నిర్మించాలని తెలిపారు. తల్లితండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలలో, వసతి గృహాలలో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలను భారీగా పెంచడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలలో గురుకులాలలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు గల భవనాలు ఉన్నాయని అన్ని అర్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు సుమారు 1 వేయి 500 మంది 5 సంవత్సరాలు దాటిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్ తెలుగు గణితం, సైన్స్ సబ్జెక్టులను బోధించడం జరుగుతుందని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్, వర్క్ పుస్తకాలు ఏకరూప దుస్తులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి ఎం. సి. ఎ. ఓ. ఉద్ధవ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జి. సి. డి. ఓ. శకుంతల ప్రధానోపాధ్యాయులు నాయకులు శ్యామ్ రావు అరిగెల నాగేశ్వర్ రావ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న

# సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల

**కాగజ్ నగర్ రురల్: జూన్13 (ప్రజాజ్యోతి)** నూతన విద్యాసంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మీనారాయణ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ బాయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధాత్రి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మరియు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, మరియు జిల్లా సైన్స్ అధికారి కటక%శీ% మధుకర్, ఎఫ్ఏఓ దేవాజీ, డిఆర్డిఓ, మరియు తహసిల్దార్ మధుకర్, ఎంపీడీవో కోట ప్రసాద్ అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం సరస్వతి దేవి పూజ నిర్వహించి నూతనంగా బడి బాట పడుతున్న పిల్లలతో అక్షరాభ్యాసం చేపించి పిల్లలకు పుస్తకాలు మరియు ఏక రూప దుస్తులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలలోనే చదువుకునే



విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది చొరవ తీసుకోవాలని, ఎక్కడైనా ప్రభుత్వ పాఠశాలలలో ఏవైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ రూరల్ ఎసై సందీప్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పెరుగు విలాస్, రౌతు సత్యనారాయణ, ఈ పుష్పలత, సిఆర్పి అర్జున్, హైస్కూల్ ఉపాధ్యాయులు, మరియు మాజీ ఎంపిటిసి పిర్సింగుల పోచయ్య, మాజీ సర్పంచ్ ఉమా, పంచాయతీ సెక్రటరీ మహేష్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి** జిల్లాలో బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు వయసు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. సమయానికి ఏకరూప దుస్తులను అందించిన స్వయం సహాయక సంఘాల కృషి ఎంతో అభినందనీయమని సమాజంలో ఏదైనా సాధించాలంటే విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలని పెద్దలు, ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు విద్యార్థులు పట్టుదల, నైపుణ్యత, ఏకాగ్రతతో కృషిచేసి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని అర్హతలు ఉన్న, శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు ప్రస్తుత తరుణంలో ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్ తెలుగు, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో బోధన జరుగుతుందని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై దృష్టి సారించి తమ పిల్లలు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులతో చర్చించాలని తెలిపారు విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ తహసిల్దార్ మధుకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల విద్యాధికారి మహిళా సంఘాల సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శిథిలావస్థకు చేరిన ఐసిడిఎస్ కార్యాలయం

### చెట్ల కిందనే సమీక్ష సమావేశాలు

**వాంకిడి, జూన్ 13( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయాన్ని చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నెలసరి ప్రాజెక్టు మీటింగులు పెట్టుకున్న వివిధ గ్రామాల నుండి వచ్చిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కనీస వసతులు లేక చెట్ల నీడనే కార్యక్రమాలు నిర్వహిస్తూ, గడుపుతున్నారు, కనీసం అంగన్వాడి మహిళకు సైతం కార్యాలయంలో మూత్రశాలలో ఉండకపోవడం విడ్డూరం, ఉన్న ఒక మూత్రశాలలో సమావేశాలు నిర్వహిస్తున్న క్రమంలో వచ్చిన అంగన్వాడీ టీచర్లకు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కనీసం భవంతి లేకపోవడం విడ్డూరం, గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఐసిడిఎస్ కార్యాలయం పదను పట్టి శిథిలవస్తకు చేరింది, కార్యాలయానికి పక్కనున్న గది నేలకొరిగింది, కార్యాలయానికి వచ్చిన అంగన్వాడి టీచర్లు భయబంతులకు గురవుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నెలసరి ప్రాజెక్టు మీటింగులకు మరియు ఐసిడిఎస్ కార్యాలయాన్ని నిర్మించగలరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







## విమాన ప్రమాద మృతులకు బెల్లంపల్లి వాకర్స్ నివాళులు

**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విమాన ప్రమాద మృతుల ఆత్మకు శాంతి కలగాలని శుక్రవారం నివాళు లర్పించారు. విమాన ప్రమాద దుర్ఘటనలో ప్రయాణికులు మృతి చెందడం చాలా బాధాకరమని అధ్యక్ష కార్యదర్శులు రాజన్న, నగేశ్ పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ మృతుల కుటుంబాలకు అండగా ఉండి, ధైర్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్‌కు సన్మానం

**వాంకిడి,జూన్ 13( ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దీక్ష భూమి వద్ద ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ డివిజన్ అధ్యక్షులు జాడి రవి దాస్, కార్యదర్శి నైతం కిరణ్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం సహ చట్టం సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు దుర్గం సుధాకర్, మాన్కరే జనార్ధన్,చునర్కర్ శ్రీకాంత్, డి.వై.ఏఫ్.వై జిల్లా అధ్యక్షులు గేడం టీకనంద్, స్వేరో మండల నాయకులు గోలేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.





## 5 సం.ల లోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ జిల్లాలో గల 0–5 సంవత్సరాలలోపు వయసు పిల్లల ఆధార్ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్య గిరిజన సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, బ్యాంకు తపాలా పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయించాలని తెలిపారు జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు 15 సంవత్సరాలు దాటిన వారు ఆధార్ బయోమెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో గల 102 గిరిజన గ్రామాలలో ప్రధానమంత్రి జూ గా పథకం కింద శిబిరాలు నిర్వహిస్తున్నందున ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు ఆధార్ నమోదు కేంద్రాలు ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ డిస్టిక్ మేనేజర్ గౌతమ్ ను సంప్రదించాలని తెలిపారు కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యు ఐ డి అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సౌబన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లీడ్ డిస్టిక్ మేనేజర్ రాజేశ్వర్ జోషి విద్య గిరిజన సంక్షేమ శాఖల అధికారులు సి. ఎస్. సి. నిర్వాహకులు పాల్గొన్నారు

## డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు స్వచ్ఛంద సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

### జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి** జాతీయ కార్యచరణ ప్రణాళికా పథకం క్రింద మాదకద్రవ్యాల నిర్వహణ నిర్మూలించడం కొరకు జిల్లాలో డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం కొరకు అర్హత అనుభవం కలిగిన స్వచ్ఛంద సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల స్వచ్ఛంద సంస్థలు ఈ-అనుదన్ https://grants-maje.gov.in/ngo-login పోర్టల్‌లో నెల 30వ తేదీలోగా నమోదు చేసుకోవాలని పోర్టల్ లో నమోదు తర్వాత దరఖాస్తును జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఎ సెక్షన్ లో సమర్పించాలని తెలిపారు

## జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజా జ్యోతి** కొమరం భీమ్ జిల్లాలోని కోర్టు భవన సముదాయంలో ఈ నెల 14వ తేదీన 2వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని వివిధ కోర్టుల పరిధిలో గల కుటుంబ సివిల్ క్రిమినల్ ఎక్సైజ్ ఎన్.ఐ. యాక్టు ఇతర అన్ని కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు



## రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

### మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు

**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** గత కొంత కాలంగా రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు పెండింగ్‌లో ఉన్న వాటి సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు తహశీల్దార్ జ్యోస్న తో కలిసి తాండూరు మండలం లోని గంపలపల్లి లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండారైతులు తమ భూముల సమస్యల కోసం అర్జీలను సమర్పించినట్లయితే వాటిని అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఏజజొద్దీన్, కార్యదర్శి కల్పన, రాజేశ్వరి పద్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సుభద్ర కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన

**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆదేశాల మేరకు తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా,మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు హక్కు పత్రాలు పంపిణీ చేసి లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గులు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎండి జుబైర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మంతెన శివకృష్ణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి గౌస్, జావిద్ హుస్సేన్, చాంద్ ఖాన్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




## యదేశ్చగా మద్యం అక్రమ రవాణా

### వేమనపల్లి పరిధిలో హద్దులు దాటుతున్న మద్యం


### మామూలుగా తీసుకుంటున్న అధికార యంత్రాంగం

**ప్రజాజ్యోతి జూన్ 13(చెన్నూరు)** వేమనపల్లి మండల పరిధిలో అక్రమ మద్యం రవాణా జోరుగా సాగుతుంది. పక్క రాష్ట్రంలో మద్యం నిషేధంలో ఉండడాన్ని ఆసరాగా తీసుకొని సమీపంలోని ప్రాణహిత నది మీదుగా మహారాష్ట్రకు మద్యం తరలిస్తూ పలువురు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికంగా ఆరోపణలున్నాయి. వేమనపల్లి మండల కేంద్రంలో ఉన్న ఓ వైన్ షాపు నుండి రాత్రింబవళ్ళు తేడా లేకుండా మద్యం సరఫరా చేస్తుండగా, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తూ, మామూలుగానే తీసుకుంటున్నట్లు విమర్శలు వెళువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రావస్థను వీడి అక్రమ దందాకు అడ్డుకట్ట వేసి, మధ్యాన్ని హద్దులు దాటిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై చెన్నూరు ఎక్షయిజ్ సీఐ హరిని వివరణ కోరగా, ప్రాణహిత మీదుగా మద్యం సరఫరాపై దృష్టి సారించి, కారకులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## జలపాతాలకు పర్యటక కేంద్రాలకు

# నిధులు కేటాయించాలి అభివృద్ధి చేయాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వినతి.. డివైఎఫ్ఐ నాయకుల వినతి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 13 ప్రజాజ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జలపాతాలు పర్యాటక కేంద్రాల అభివృద్ధి కొరకు నిధులుమంజూరు చేసి అభివృద్ధి చేయాలి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గొడిసెల కార్తీక్ జిల్లావ్యాప్తంగా చాలా జలపాతాలు పర్యాటక కేంద్రాలు ఉన్నాయి వాటికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసి దాని ద్వారా పారటకులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంది ఎక్కువగా రాబడి పెరుగుతుంది కొంత అభివృద్ధి అవ్వటానికి అవకాశం ఉంటుంది చింతల మాదాల జలపాతం ఉల్లిపిట్ట సంతుల గుండం గుండాల జలపాతం వాంకిడి మండలంలోని జలపాతాలు వాటితో పాటు పర్యటక కేంద్రాలు ఆడ ప్రాజెక్ట్ మర్లవాయి జోడేఘాట్ ప్రాణహిత ప్రాజెక్ట్ వంటివి జిల్లాలో ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యక చాలామంది పరాటకులు రావడానికి ఇబ్బంది పడుతున్నారు వర్షాకాలం జలపాతాలను దృష్టిలో పెట్టుకొని త్వరలో మహిళల కొరకు ప్రత్యేక గదులు మూత్రశాలలు ఏర్పాటు చేసి పర్యటకులకు అన్ని విధాలుగ సౌకర్యాలు ఏర్పాటు చేసి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని జలపాతాల చుట్టూ ప్రత్యేక కంచెలు ఏర్పాటు చేయాలని కోరారు అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తాము వాటితో పాటు ప్రత్యేక నైట్ వాచ్మెన్ ఉండేటట్లు చూస్తాము జిల్లా ఫారెస్ట్ అధికారులుతో మాట్లాడి అభివృద్ధి చేసేలా చూస్తామని జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి ప్రత్యేక పర్యవేక్షణ ఉండేటట్లు చూస్తామని రాత్రిపూట వాచ్మెన్ ఉండేటట్లు చూస్తామని తెలిపారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్ గోడిసెల కార్తీక్ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు మాత్రమే షటర్లు కేటాయించాలి



**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయంలో అర్హులకు మాత్రమే షెటర్లు కేటాయించాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు వారు వినతిపత్రం సమర్పించారు. మార్కెట్ తో సంబంధం లేని వారికి షటర్లు కేటాయించాలని ఆరోపించారు. షట్టర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి పారదర్శకతతో చేయాలని వారు కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** మంచిర్యాల్ జిల్లాబీబెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలంలో లంబాడితండా %ఖిఖరి% గ్రామంలో కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.



## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

### తాండూర్ సీఐ కుమారస్వామి




**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తాండూర్ సీఐ కుమారస్వామి హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్ , ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

## అహ్మదాబాద్ విమానం ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరం

### జిల్లా కార్యదర్శి రైతు సంఘం కొండు బానేష్




**బెల్లంపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి)** విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రకటనలో దిగ్బంతి ని వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లో నిన్న జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనకు విచార వ్యక్తం చేస్తూ ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రమాదంలో 169 మంది భారతీయుడు 53 మంది ఇంగ్లాండ్ పౌరులు 1. కెనడియన్ మంది విమాన సిబ్బంది అదేవిధంగా విమానం కుప్పకూలిన ప్రాంతంలో 20 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జరిగిన ఘటనపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.



## భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

**డిప్యూటీ తహశీల్దార్ జాదవ్ రమేష్**

**ఇచ్చోడ రూరల్, జూన్ 13, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన భూ భా రతి రెవెన్యూ సదస్సులలో రై తులు దీర్ఘ కాలికంగా ఎదు ర్కొంటున్న సమస్యలను పరి ష్కరించడం జరుగు తుం దని ఇచ్చోడ మండల డిప్యూటీ తహశీల్దార్ జాదవ్ రమేష్ అన్నారు. శుక్రవారం ఇచ్చోడ మండలం లోని ముఖ్రా గ్రామం లో జరిగిన భూ భారతి రెవె న్యూ సదస్సు లో ఆయన పా ల్గొన్నారు. భూ సమస్యల పరి ష్కారం కోసం ఈ రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్ ఐ ఎస్ ఏ హు స్సేన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర నూతనంగా మంత్రివర్గ విస్తరణ లో నియ మితులు అయిన గనులు, కా ర్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీస్ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెం కటస్వామిని మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సన్మా నం చేసి, పుష్పగుచ్చం అందజే సి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంక టయ్యతో పాటు కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి, స భ్యులు కొంకటి లక్ష్మీనారాయ ణ, రేణికుంట్ల ప్రవీణ్, రాంబా బు నాయక్, జిల్లా శంకర్, ఎస్సీ, ఎస్టీ పిఓ ఆక్ట్ మేంబర్, టిజి ఎన్ జి ఓ బిట్ల వెంకటేష్, భెల్ మాజీ ఇంజినీర్ సామ్రాట్ లు ఉన్నారు.



## రైతులు నాణ్యమైన విత్తనాలను ఎన్నుకోవాలి

**బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి**

**బోథ్, జూన్ 13 (ప్రజా జ్యోతి)** రైతులు నాణ్యమైన ఎరువులు విత్తనాలను పంట పొలాల్లో నాటుకోవాలని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి అన్నారు. సోనాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున నాణ్యమైన శాస్త్రీయమైన పద్ధతుల ద్వారా ఎంపిక చేయబడిన మేలు రకం విత్తనాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకం విత్తనాలకు దూరంగా ఉండాలని, వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సూచించిన సమయంలోనే పంటలు విత్తుకోవాలని దానిలో భాగంగానే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనాల మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పలువురు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రిగా జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నూ తన జిల్లా ఇన్చార్జి మంత్రి గా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూ పల్లి కృష్ణారావును రాష్ట్ర ప్రభు త్వం నియమించింది. ఈ మేర కు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి గా నియమించి నట్లు గురువారం రాత్రి ప్రభు త్వం ఆదేశాలు జారీ చేసింది. గత 18 నెలలుగా ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లా ఇన్చార్జి గా కొ నసాగిన రాష్ట్ర పంచాయతీ రా జ్, గ్రామీణ అభివృద్ధి, మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియా సీతక్క ను ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జిగా ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. జూప ల్లి కృష్ణారావు ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లాలోని కోలా పూర్ అసెంబ్లీ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు ఆరుసా ర్లుగా ఎమ్మెల్యేగా గెలుపొందా రు. 2023 లో తెలంగాణ రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడ్డాక డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్ రెడ్డి మంత్రివర్గంలో జూపల్లి కృష్ణారావుకు రాష్ట్ర ఎక్సైజ్, సంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరిం చారు. కృష్ణారావు గతంలో గ్రా మీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది.

**కృతజ్ఞతలు తెలిపిన కంది**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇం చార్జి మంత్రిగా నియ మితులై న జూపల్లి కృష్ణారావు కి ఆది లాబాద్ అసెంబ్లీ నియోజ కవ ర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి హృదయ పూర్వ క శుభాకాంక్షలు తెలిపారు. జూపల్లి కృష్ణారావు ని అదిలా బాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి గా నియమించినందుకు ప్రభు త్వాని కి కృతజ్ఞతలు తెలిపా రు.



# యువకులను కొట్టిన 5గురిపై కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్

**నేరంలో పాల్గొన్న మైనర్ ను కో ర్టు ఆదేశాలతో, జ్యువెనల్ హెూం కు తరలింపు**

**రౌడీ లుగా, గ్యాంగు లుగా ఏ ర్పడి దౌర్జన్యానికి, గొడవలు చే సే వారిపై కఠిన చర్యలు**

**రౌడీ షీటు ఏర్పాటు చేసి చర్య లు చేపడతాం**

**బాధితుని ఫిర్యాదు మేరకు ఆ దిలాబాద్ ఒకటో పట్టణ పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదు**

**బాధితున్ని రెండుసార్లు తీవ్రం గా కొట్టి గాయపరిచిన నింది తులు**

**నేరానికి ఉపయోగించిన బైక్ స్వాధీనం**

**అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** యువకులను కొట్టిన ఐదుగు రుపై కేసు నమోదు చేసి ఇద్దర ని అరెస్టు చేసినట్లు ఆదిలాబా ద్ డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నేరంలో పాల్గొ న్న ఓ మైనర్ ను కోర్టు ఆదేశాల తో జ్యువెనల్ హెూంకు తరలిం చినట్లు తెలిపారు. రౌడీలుగా, గ్యాంగులుగా ఏర్పడి దౌర్జన్యా నికి దిగి గొడవలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. రౌడీషీట్ ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. బాధితు ని ఫిర్యాదు మేరకు ఆదిలాబా ద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు చె ప్పారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

గురువారం రాత్రి 22.00 గం టల సమయంలో ఫిర్యాదు దా రు బాధితుడు మసూద్ నగర్ కు చెందిన షేక్ అజీమ్ షేక్ హ బీబ్ తెలిపిన వివరాల ప్రకారం గత 11.06.2025 రాత్రి సు మారు 21.00 గంటల సమ యంలో షేక్ అజీజ్, తన సోద రుడు అజీమ్, మోటార్ సైకిల్ పై వెళ్లుతున్న సమయంలో అ మేన్ అనే వ్యక్తి అతని మీద ఉ మ్మేసాడు. దానికి అతని సోద రుడు అమేన్ ను ఉమ్మేసేట ప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు. అమే న్ కోపం తో అప శబ్దాలు చేస్తూ మోటా ర్ సైకిల్‌పై వెళ్లిపోయాడు. అం తలో షేక్ అజీజ్ తన మోటార్ సైకిల్‌పై బషీర్ కిరాణా షాప్ ఎ దుట ఉండగా, అమేన్ మళ్లీ వ చ్చి అతని మోటార్ సైకిల్ ను వెనుకవైపు నుంచి ఢీకొట్టి, మో టార్ సైకిల్ కీ తో కొట్టాడు. మొదటిసారి అప్పటికి అమేన్‌తో పాటు వచ్చిన నాహీద్, అర్బా జ్, ఒక మైనర్ వ్యక్తులు షేక్ అ జీజ్‌ను చేతులతో కొట్టారు. రెండవసారి తరువాత ఫిర్యా దుదారు పాత బస్టాండ్ వైపు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా, నాహీద్, మైనర్, జాహీద్ అనే వ్యక్తులు ఆయనపై రాళ్లతో, కర్రలతో దాడి చేశారు. వారు ఆయనను చంపే ఉద్దేశంతో దాడి చేసి అక్కడి నుండి పరా రయ్యారు. ఈ దాడిలో ఫిర్యా దుదారికి తలపై గాయమై రక్తస్రావం జరిగిందని ఫిర్యాదు దారు తెలుపగా, ఫిర్యాదు దా రు రిమ్స్‌కి వెళ్లి చికిత్స పొందా రు. చికిత్స అనంతరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి పై వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు సమర్పించా రు. ఈ విషయంపై ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లా డుతూ గ్యాంగ్ లుగా, రౌడీలు గా ప్రవర్తిస్తున్న వారిపై కఠిన చ ర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. వారిపై రౌడీషీ ట్లు ఏర్పాటు చేసి తగు చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆది లాబాద్ జిల్లాను ప్రశాంతమైన వాతావరణం కల్పించే దిశగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కేసు లోఅ–మీన్, జహీద్ లను అరెస్టు చేసి రి మాండ్ కు తరలించడం జరి గిందని, మైనర్ ను నిజామాబా ద్ జువేనల్ కోర్టుకు తరలిం చగా జువేనల్ హెూమ్ కు పం పడం జరిగింది. మిగిలిన వారి ని త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేరానికి ఉపయో గించిన బైక్ ను స్వాధీనం చేసు కోవడం జరిగిందని తెలిపారు.

# స్క్రాప్ దుకాణాల యజమానులు జాగ్రత్తగా వ్యవహరించాలి

**దొంగ వస్తువులు కొంటె స్క్రాప్ దుకాణాల యజమానుల పై చట్ట ప్రకారం చర్యలు**

**కాపర్ వైర్లు, సబ్మెర్సిబుల్ మో టార్లు, వాహనాలు వాటి విడి భాగాలు కొనే ముందు యజ మానులా కాదా అని సరిచూ సు కోవాలి**

**దొంగ వస్తువులు కలిగి ఉన్నా కొన్న చట్ట ప్రకారం నేరమే**

**ఇప్పటివరకు ఆదిలాబాద్ పట్టణంలో ఇద్దరి అరెస్ట్**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి)** దొంగ వస్తువులు కొన్న యజ మానులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కొరడా ఝుళిపించడంతో గత నెల ప లు కేసులు నమోదైన విషయం విధితమే. ఈ సందర్భంలో ఆ దిలాబాద్ ఒకటో పట్టణ పోలీ స్ స్టేషన్ లో ఈనెల నాలుగవ తారీఖున ఒకరు సమీర్ హు స్సేన్ బొక్కల్ గూడా, ఆదిలా బాద్ రెండో పట్టణ పోలీస్ స్టేష న్ లో గురువారం ఒకరు కుర్షిత్ నగర్ కు చెందిన షేక్ ముజాహి ద్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. షేక్ ముజా హిద్ వద్ద గత నెల జరిగిన ఆక స్మిక దాడిలో ఎలక్ట్రిక్ మోటా ర్లు, బ్యాటరీలు, 60 మీటర్ల స ర్వీస్ వైరు, 73 మీటర్ల చిన్న ఎలక్ట్రిక్ సర్వీస్ వైర్, రెండు పైపు ప్యాకెట్లు, మిగిలిన దొంగ వస్తువులు లభించినదని అత నిపై ఆదిలాబాద్ టు టౌన్ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడిందని, గురువారం రా త్రి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలి పారు. అదేవిధంగా పట్టణంలో ఇతర స్క్రాప్ దుకాణాల య జమానులకు దొంగ వస్తువుల ను కొనరాదని కొన్న వారిపై చ ట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయని హెచ్చరించారు. ముఖ్యంగా వాహన మోటర్లు, కొత్త ఇంటి వైర్లు, వాహనాలు, వాహనాల విడిభాగాలు, కాప ర్ సామాగ్రి, ప్రభుత్వ సామాగ్రి, మిషన్ భగీరథ పైపులు బి ఎస్ ఎన్ ఎల్, జియో వైర్లు లాంటి వి కొనరాదని, మోటార్లు, వా హనాలు కొన్న ఎడల వారి య జమానులచే ధృవీకరించబడి ఉండాలని తెలిపారు. నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై చ ట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటూ, కేసుల నమోదు చేయబడతాయని హెచ్చరిం చారు. స్క్రాప్ దుకాణాలలో వ స్తువులను అమ్మే వారి పేరు, ఫోన్ నెంబరు, అమ్ముతున్న వ స్తువు వివరాలను కలిగి ఉండే లా ఒక రిజిస్టర్ ను నిర్వహిం చాలని తెలిపారు. పోలీసు వా రు వచ్చి విచారించినా, తనిఖీ చేసినప్పుడు అమ్మిన వారి పూ ర్తి వివరాలు అందులో కనబడా లని తెలిపారు.



## ప్రైవేట్ స్కూళ్లలో వర్కింగ్ జర్నలిస్టులకు 50% ఫీజు రాయితీ

**ఉత్తర్వుల కాపీని టీయూ డ బ్ల్యూజే యూనియన్ కు అంద జేసిన డీఈవో**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి) 2025 - 26 విద్యా సంవత్స రానికి గాను జర్నలిస్టుల పిల్ల లు ప్రైవేట్ , ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఎచ్-143) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బేత రమేష్, ప్రధాన కార్యదర్శి ఎల్ రాజు కోరారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జ ర్నలిస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠ శాలల నుండి 50 శాతం స్కూ ల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నా మని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు జిల్లా విద్యాశాఖ అధి కారి శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞత లు తెలిపారు. అదిలాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూ ల్ మేనేజ్మెంట్లకు సర్కులర్ ఉత్తర్వులు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలు పరిచేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. అర్హులై న వర్కింగ్ జర్నలిస్టులు అంద రూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని టీ యూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేర కు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూ నియన్ నాయకులు శానం ప్ర వీణ్, మడుపు సంతోష్, తేజ, మిట్టపల్లి మధు, సుభాష్, ర త్నాకర్, విజయ్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన బాధితుడు

కడెం, జూన్ 13 (ప్రజా జ్యోతి): నిర్మల్ జిల్లా కడెం మండలం లోని ఎలగడప గ్రామాని కి చెందిన కంకట్ల రవి అనే యువకుడు బస్సులో ప్రయాణం చేసిన సమయంలో పాస్పోర్ట్ ను కోల్పోవడం జరిగింది. అని బాధితుడు రవి తెలిపిన వివరాల ప్రకారం గత నెల మూడవ తారీకు రోజున హైదరాబాద్ నుండి నిర్మల్ కు వస్తున్న బస్సు లో తాను ప్రయాణం చేస్తున్నానని, అదే సమయంలో మార్గమధ్యలో తన హ్యాండ్ బ్యాగ్ మిస్ అవ్వడం జరిగిందని, అందులో తనకు సంబంధించిన ఇంపార్టెంట్%దీ%7783515 నంబర్ గల పాస్పోర్ట్ అదే బ్యాగులో పెట్టడంతో బ్యాగుతోపాటు పాస్పోర్ట్ కూడా మిస్ అవ్వడం జరిగిందని తెలిపాడు. తాను బస్సులో ప్రయాణించిన రోజు నుండి నేటి వరకు ఎంత వెతికిన పాస్పోర్ట్ వివరాలు అడ్రస్ ఏమి దొరకలేదని అన్నారు. ఎవరికైనా మార్గమధ్యలో కనబడిన దొరికిన వారు 9494557603 గల నెంబర్ కి కాల్ చేసి తెలుపగలరని బాధితుడు కోరాడు.

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫైటింగ్



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఘర్షణ జరిగింది. ఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్యాంప్ ఆఫీసులో ఇరు వురి గొడవ చోటుచేసుకుంది. ఇటీవల బీజేపీలో చేరిన యు వనా యకుల మధ్య నెలకొన్న రాజకీయ, ఇతరత్రా పరిణా మాల నేపథ్యంలో శుక్రవారం ఘర్షణ చోటు చేసుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే తన యుడు పాయల్ శరత్ (బన్నీ), నాయకుడు గంద్రత్ మహేంద ర్ పరస్పరం దాడి చేసుకోగా మహేందర్ కు గాయాలయ్యా యి. ఇతర నేతలు ఇద్దరి మ ధ్య ఘర్షణని నిలువరించారు.

# సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం



వాంకిడి, జూన్ 13(ప్రజాజ్యోతి) వాంకిడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆర్జుగూడ లో బడిబాట కార్యక్రమం శుక్రవారం రోజున మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నటరాజ్ ప్రధానోపాధ్యాయురాలు ధర్మబాయి సీఆర్పీలు విజయబాబు సందీప్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఒకటవ తరగతి లో అడ్మిషన్ పొందిన ఐదుగురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీలో లక్ష్మి ఉష ఉపాధ్యాయులు శ్రీనివాస్ జగదీష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

వాంకిడి, జూన్ 13( ప్రజా జ్యోతి ) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని ఖిరిడి, నవేదరి ,సరండి,గొయాగం,గ్రామపంచాయతీ లలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ్ అనంతరం మాట్లాడుతూ పెద ప్రజల కన్లలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యొక్క ధ్యేయం ప్రతి ఒక్క అర్హులైన పేదవారికి విడతల వారీగా ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యూత్ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెండే హనుమంతు,మారుతీ,బాబూరావు,మరియు సరండి గొయగం,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## ఆన్‌లైన్ జీరో పర్మిట్ సిస్టమ్‌ను ఆదిలాబాద్ జిల్లాలో అమలు పర్చాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి) ఆన్ లైన్ జీరో పర్మిట్ సిస్టమ్ ను ఆదిలాబాద్ జిల్లాలో అ మలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు. ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టమ్" మీద అవగా హన సమావేశం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సం బందిత కార్యనిర్వాహక శాఖ అదికారులు , కాంట్రాక్టర్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గనులు, భుగ ర్భశాఖ, సహాయ సంచాలకు లు ఇంచార్జి సంబంధిత కార్య నిర్వాహక శాఖ అధికారులు, కాంట్రాక్టర్ లకు ఆన్ లైన్ జీరో పర్మిట్ సిస్టమ్ పై పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంద ని, ఆన్ లైన్ జీరో పర్మిట్ సిస్ట మ్ ని జిల్లాలో అమలు పరచా లని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ లకు తగు సూచన లు, సలహాలు చేశారు. ఈ కా ర్యక్రమంలో ఏడి మైన్స్ రమే శ్, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, తది తరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రలా పంపిణి

**నెరవేరిన పేద ప్రజల స్వంత ఇంటి కళ**

ఆదిలాబాద్ టౌన్, జూన్ 13, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ పట్టణం లోని శాం తినగర్ వార్డ్ నంబర్ 34 లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన 22 మంది లబ్ధిదారులకు శుక్ర వారం ఇళ్ల మంజూరు పత్రాల ను పంపిణి చేశారు. పేద ప్రజ ల స్వంతింటి కళ సాకార మైం దని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలోము న్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ న రేందర్, జూనియర్ అకౌంటెంట్ కార్తీక్, కౌన్సిలర్ జోగు ప్రేమేంద ర్, 34 వ వార్డ్ మైనారటి ఇం దిరమ్మ కమిటీ సభ్యులు ఎస్ కె. మన్సూర్, బీసీ కమిటీ స భ్యులు మోర ఆశన్న, జగదీశ్వ ర్ రెడ్డి 22 మంది లబ్ధిదారులు పాల్గొన్నా రు. 34 వ వార్డ్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ సంద ర్భంగా ఎస్ కె. మన్సూర్ మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హా యంలో ఆదిలాబాద్ నియోజ కవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో 22 మంది కి ఇళ్లు అర్హులైన వారికి రావడం సంతోష కరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% పేదలకు అనేక సం క్షేమ పథకాలను అందిస్తున్న దని కొనియాడారు. ప్రతి పేద ప్రజల కు విడతల వారీగా ఇం దిరమ్మ ఇళ్లను అర్హులైన వారం దరికీ అందజేస్తామని చెప్పా రు.




## ఆత్మహత్య చేసుకునే వ్యక్తిని కాపాడిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు

**జిల్లా పోలీసులకు ధన్యవాదా లు తెలిపిన కుటుంబసభ్యులు**

**చనిపోతాను అంటూ వీడియో తీసి తండ్రికి పంపిన యువకు డు**

**యువకున్ని రాత్రి వర్షంలో శ్ర మించి పట్టుకున్న ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీసులు, తాంసి పోలీసులు**

**గురువారం రాత్రి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో తండ్రి ఫిర్యాదుతో సర్చ్ ఆ పరేషన్**

**త్వరితగతిన స్పందించి యు వకున్ని కాపాడిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు**



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 13, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ పట్టణంలోని ర వీంద్ర నగర్ కు చెందిన మహ మ్మద్ పైసల్ కుటుంబ సమ స్యలతో సతమతం అవుతూ గత రాత్రి తన తండ్రికి ఒక వీ డియో పంపించి నేను ఇకనుం డి మీకు దూరం అవుతున్నా ను, నాన్న సెలవు అని వీడి యో సందేశాన్ని పంపించాడు. తదుపరి ఫోన్ ను స్విచ్ ఆఫ్ చేశారు. ఈ కారణంగా తండ్రి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా వెంటనే సెల్ఫోన్ ఆధా రంగా అతనిని గుర్తించి తాంసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డా ది ప్రాజెక్టు వద్ద బాధితుని సె ల్ఫోన్ సిగ్నల్స్ ను గుర్తించగా, వెంటనే స్పందించి తాంసి డ యల్ 100, బ్లూ కోర్టు సిబ్బం ది, ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ సిబ్బంది, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వడ్డాది ప్రాజెక్టు వద్దకు వెళ్ళి వెతకగా బాధితుడు లభ్యమైనట్టు ఆది లాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ల భ్యమైన వ్యక్తిని తన తండ్రికి అప్పగించడం జరిగిందని, ఈ సందర్భంగా కుటుంబ సభ్యు లు జిల్లా పోలీసు యంత్రాంగా నికి ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ కి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీసు సిబ్బందికి, తాంసి డయ ల్ హండ్రెడ్, బ్లూ కోర్ట్ సిబ్బంది కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. తక్షణమే స్పం దించి జిల్లా పోలీసులు ఎంత గానో తమకు సహాయ సహకా రాలు అందించారని తమ కు మారుని కాపాడారని వారికి కృ తజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పోలీసు వ్యవస్థను జిల్లాలో స మర్థవంతంగా నిర్వహించ బ డు తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.